

## తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు ఆర్థిక భరోసా

* జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**శెనార్తి మీడియా, కరీంనగర్:**

కోవిడ్ కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన బాల బాలికలకు ఆర్థిక సహాయంతో పాటు నైతికంగా అండగా నిలుస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఈ పిల్లలతో ఆమె ఆత్మీయంగా సమావేశమయ్యారు. జిల్లాలో కోవిడ్ వల్ల తల్లిదండ్రులను కోల్పోయిన ఏడుగురు పిల్లల్లో నలుగురికి 18 సంవత్సరాలు నిండిన సందర్భంగా కలెక్టర్ వారిని స్వయంగా కలిశారు. ఈ సందర్భంగా విద్య, జీవన విధానం, భవిష్యత్ లక్ష్యాల గురించి తెలుసుకొని, ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. చెడు ఆలోచనల్ని వదిలి, కష్టపడి చదివి, సమాజంలో నిలదొక్కుకోవాలని, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. పిల్లలకు వారసత్వంగా ఉన్న ఆస్తులు వారికే అందేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పీఎం కేర్ ఫండ్ ద్వారా ఇచ్చే సొమ్మును విద్య అవసరాలకు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బ్యాంకు పాస్‌బుక్స్, ఆరోగ్య కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఒకరిని పాలిటెక్నిక్ కళాశాలలో, మరొకరిని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో చేర్పించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ డిడబ్ల్యూఓ సబిత, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ ధనలక్ష్మి, డిసిపిఓ పర్వీన్, పిఓలు తిరుపతి, శాంత, ఎల్సిపిఓ రాజు తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియా, డీఏపీపై అవగాహన సమావేశం

**శెనార్తి మీడియా, కరీంనగర్:**

కొత్తపెల్లి రైతు వేదికలో నానో టెక్నాలజీ ఆధారంగా నానో యూరియా, డీఏపీపై అవగాహన కల్పించేందుకు కరీంనగర్ జిల్లాస్థాయి అవగాహన సమావేశాన్ని వ్యవసాయ శాఖ, కోరమండల్ కంపెనీ సమన్వయంతో నిర్వహించారు. సమావేశంలో కరీంనగర్ జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, ఈ వానాకాలంలో సాగు చేసే మొక్కజొన్న, పత్తి వంటి పంటలకు సాధారణ ఎరువుల వినియోగాన్ని 25 నుండి 50 శాతం వరకు తగ్గించి, నానో యూరియా మరియు డీఏపీని 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలని సూచించారు. దీనివల్ల పంట దిగుబడి పెరుగుతుందని, రైతులకు ఈ విధంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఉద్యాన శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ శేఖర్ మాట్లాడుతూ, ఆయిల్ పామ్ పంటను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలని, ఆయిల్ పామ్ సాగు చేసే రైతులను గుర్తించాలన్నారు. horticulture, sericulture ఆఫీసర్ కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ, నానో యూరియా, డీఏపీను ఉద్యాన పంటలపైనా వాడవచ్చని తెలిపారు.




కోరమండల్ ప్రతినిధి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, డీఏపీ, యూరియాల తయారీకి విదేశాల నుండి పెద్ద ఎత్తున దిగుమతులు జరిగే సందర్భంలో, దేశీయంగా తయారైన నానో యూరియా, డీఏపీ వినియోగాన్ని రైతులు ప్రోత్సహించాలని సూచించారు. నానో బిజినెస్ మేనేజర్ ఎల్ స్వరూప్ నానో యూరియా, డీఏపీ వినియోగ విధానం, ఉపయోగాలపై సవివరంగా వివరించారు. సమావేశంలో కోరమండల్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, సీనియర్ జోనల్ మేనేజర్ సజన్ కుమార్, మేనేజర్ నరేష్, కరీంనగర్ జిల్లా ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షుడు పెద్ది లక్ష్మీనారాయణ, మండల వ్యవసాయ అధికారులు, సాంకేతిక అధికారులు, రైతు శిక్షణా కేంద్ర ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## డి ఆర్ ఎఫ్ బృందాలు సిద్ధం

**శెనార్తి మీడియా, వేములవాడ:**

వర్షాకాలం నేపథ్యంలో ఎలాంటి విపత్తులకైనా ఎదురొడగడానికి జిల్లా విపత్తు ప్రతిస్పందన బృందాలు (డి ఆర్ ఎఫ్) పూర్తిగా సిద్ధంగా ఉన్నాయి. వేములవాడ పట్టణ పరిధిలోని నాంపల్లి గ్రామ చెరువులో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో జిల్లా పోలీస్ అధికారి మహేష్ బి. గితే పాల్గొని, బృంద సభ్యులకు సూచనలు అందించారు. ప్రమాద పరిస్థితుల్లో తక్షణమే స్పందించడానికి ప్రతి బృందం సన్నద్ధంగా ఉండాలని సూచిస్తూ, బోటులో ప్రయాణించి సభ్యులను ప్రోత్సహించారు. జిల్లాలో ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా, పోలీస్ శాఖతో పాటు డి ఆర్ ఎఫ్ బృందం 24 గంటలు పనిచేయడానికి సిద్ధంగా ఉందని చెప్పారు. బృందాల వద్ద రక్షణ పడవలు, మోటారు యంత్రాలు, వైద్య సదుపాయాలు, జీవ రక్షక జాకెట్లు వంటి అవసరమైన సామగ్రి మొత్తం సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ప్రజలు ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ సీఐ వీరప్రసాద్, ఆర్ఐలు రమేష్, యాదగిరి, ఆర్ఎస్ఐలు శ్రావణ్, సాయి కిరణ్ రాజు, ఎస్ఐ ఎల్లా గౌడ్, డి ఆర్ ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి దివ్య క్షేత్రంలో మండలాభిషేక మహోత్సవం...

* శ్రీశ్రీశ్రీ పూజ్య గురు హూమేష్ స్వామీజీ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు...

**శెనార్తి మీడియా, చిగురుమామిడి:**



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి శ్రీపాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ దివ్య క్షేత్రంలో పీఠం ట్రస్ట్ వారి సౌజన్యంలో శ్రీశ్రీశ్రీ పూజ్య గురు హూమేష్ స్వామీజీ కరకమలములచే పంచముఖ హనుమాన్ స్వామి వారి మండల పూజా కార్యక్రమం అత్యంత వైభవపేతంగా బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అగమ శాస్త్ర పండితులు నెమలికొండ రమణాచార్య స్వామి,హనుమాన్ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం తీర్థప్రసాద వితరణ,అన్నప్రసాద వితరణ కార్యక్రమం అత్యంత వైభవపేతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, ఆకవరం శివప్రసాద్, తెరాల సత్యనారాయణ, కొలుగూరి మోహన్ రెడ్డి,గూడెం లక్ష్మి, అచ్చ రవీందర్,పన్యాల రాజిరెడ్డి,తేరాల అమర్,నరేందర్ రెడ్డి,తిరుపతి రెడ్డి,బాపురెడ్డి,మధు,గణేష్, వెంకటమల్లు,సురేష్,సంపత్, ప్రశాంత్,ప్రవీణ్ కుమార్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## కన్నపేగు కనికరించింది

* తల్లి ఒడిలోకి మళ్లీ చేరిన ఉయ్యాల బాబు

**శెనార్తి మీడియా, కరీంనగర్ :**



తన బాబును ఆరోగ్య సమస్యల కారణంగా ఉయ్యాలలో వదిలి వెళ్ళిన తల్లిదండ్రులు, చివరకు మనసు మార్చుకొని మళ్లీ తీసుకెళ్లేందుకు ముందుకు వచ్చారు. గత నెల 28న కరీంనగర్ మాత శిశు సంక్షేమ కేంద్రంలో బాబును ఉయ్యాలలో వదిలి వెళ్లగా, జిల్లా అధికారులు బాబును శిశుగృహానికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. తల్లిదండ్రులు తిరిగి బాబును తీసుకోవాలంటూ సీడబ్ల్యూసీని ఆశ్రయించగా, ఆధారాలు పరిశీలించి వారే తల్లిదండ్రులని నిర్ధారించారు. కౌన్సెలింగ్ ఇచ్చి, బాబును జిల్లా పరిషత్ కార్యాలయంలో అప్పగించారు. తమ బాబు సురక్షితంగా తిరిగి లభించినందుకు తల్లిదండ్రులు జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు.

# కరీంనగర్ రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు

**శెనార్తి మీడియా, కరీంనగర్ :**

కరీంనగర్ నగరంలో తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు శాశ్వత పరిష్కారాల దిశగా అధికారులు కసరత్తు ప్రారంభించారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ సంయుక్తంగా బుధవారం బ్లాక్ స్పాట్‌లను పరిశీలించారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించామని, వాటిని శాస్త్రీయంగా పరిశీలించి తగిన మార్గాలు నిర్ణయిస్తున్నామని కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. పద్మనగర్ బైపాస్, రాం నగర్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి, మంచిర్యాల చౌరస్తా, గాంధీరోడ్డు, నాఖా చౌరస్తా, కేబుల్ బ్రిడ్జి, బైపాస్ రోడ్డులో ఉన్న మలుపులను పరిశీలించినట్లు చెప్పారు. బ్లాక్ స్పాట్‌లలో ఐలాండ్‌ల ఏర్పాటు, యూటర్న్‌ల కుదింపు, సీసీ కెమెరాల ఏర్పాటు, హెచ్‌కేఆర్ సంస్థ చేపట్టవలసిన నిర్మాణాలు వంటి ప్రతిపాదనలపై చర్చించామని వెల్లడించారు. అలాగే, ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, సేఫ్టీ చర్యల అమలుపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పరిశీలనలో మున్సిపల్, ఆర్అండ్‌బి, హెచ్‌కేఆర్ సంస్థ, స్మార్ట్ సిటీ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. నగర ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా శాశ్వత పరిష్కారాల దిశగా కృషి చేస్తున్నామని అధికారులు స్పష్టం చేశారు.



## మారుపాక హెల్త్ సబ్ సెంటర్‌లో ఆకస్మిక తనిఖీ

**శెనార్తి మీడియా, వేములవాడ అర్బన్:**

వేములవాడ అర్బన్ మండలం మారుపాక హెల్త్ సబ్ సెంటర్‌ను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్న పిల్లలకు సమయానికి వ్యాధి నిరోధక టీకాలు వేయాలని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అందించే సేవలను పరిశీలించి, రికార్డులు, మందుల నిల్వలను కూడా పరిశీలించారు. అన్ని వైద్య సదుపాయాలు సమర్థంగా అందించడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సంపత్ కుమార్, PO MCH డాక్టర్ అంజలీనా, ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి 50కిలోల బియ్యం అందజేసిన గుంటి ఎల్లయ్య...

* నిరుపేద మాస్టిన్ కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలి..
* మంత్రి పొన్నంకు సామాజిక సేవకులు గుంటి ఎల్లయ్య విజ్ఞప్తి...

**శెనార్తి మీడియా, చిగురుమామిడి:**

ఆపదలో ఉన్న నిరుపేదలకు నేనున్నాను అంటూ అండగా నిలుస్తున్నారు సామాజిక సేవకులు గుంటి ఎల్లయ్య.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామానికి చెందిన గుంటి ఎల్లయ్య గ్రామంలో నిరుపేదలు ఎవరైనా మృతి చెందితే తక్షణమే స్పందించి వారి కుటుంబాలకు తనకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. రామంచ గ్రామానికి చెందిన దర్శనం రామదాసు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతికి గల కారణాలను తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు 50కిలోల బియ్యాన్ని అందజేశారు.అనంతరం గుంటి ఎల్లయ్య మాట్లాడుతూ రామంచ గ్రామంలో మాస్టిన్ కులస్తులు చాలామంది ఎలాంటి ఆస్తిపాస్తులు లేకుండా ఇళ్ల స్థలాలు,ఇండ్లు లేక వర్షాకాలంలో నానా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.నిరుపేదలను గుర్తించి ప్రభుత్వం ఎక్కువ మొత్తంలో మాస్టిన్ కులస్తులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే విధంగా మంత్రి పొన్నం ప్రభాకర్ చర్యలు తీసుకోవాలని ఎల్లయ్య విజ్ఞప్తి చేశారు.కూలి చేసుకొని కుటుంబాలను వెల్లదీస్తున్న మాస్టిన్ కులస్తులను ప్రభుత్వం గుర్తించాలని,డబుల్ బెడ్ రూమ్‌లు ఇస్తామని గత ప్రభుత్వం వారిని మోసం చేసిందని ఎల్లయ్య ఆరోపించారు.పేదరికంలో ఉన్న తమను ఆదుకుంటూ అండగా నిలుస్తున్న ఎల్లయ్యకు మాస్టిన్ కులస్తులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దర్శనం స్వామి,దర్శనం రమేష్, దర్శనం చందు, దర్శనం పెద్ద నరసయ్య, దర్శనం చంద్రయ్య, దర్శనం చిన్నస్వామి, దర్శనం కృష్ణ తదితరులు ఉన్నారు.

## పలు అభివృద్ధి పనులకు విప్ శంకుస్థాపన

**శెనార్తి మీడియా, వేములవాడ:**

వేములవాడ పట్టణంలోని 24, 25, 26, 27 వార్డుల్లో సీసీ రోడ్లు, సైడ్‌డ్రెయిన్‌లు సహా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గత పది సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేస్తున్నామని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నం బియ్యం పథకాన్ని అమలు చేస్తున్నామని, రైతులు, నేతన్నల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. గతంలో రైతులకు రుణమాఫీ చేసినట్లు, ఇప్పుడు చేనేత కార్మికుల రుణాలను కూడా మాఫీ చేసినట్టు గుర్తు చేశారు. వేములవాడను చేనేత క్లస్టర్‌గా అభివృద్ధి చేయాలని, నేతన్నలకు యారన్ డిపో మంజూరు చేసినట్టు, 90 శాతం సబ్సిడీపై యారన్ పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. నేతన్నలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పారు. రాజన్న ఆలయ అభివృద్ధి, రోడ్ల విస్తరణ, మూల వాగు, గుడి చెరువులో మురుగు నీరు కలవకుండా ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రజల సూచనలు, సలహాలను తీసుకుంటూ ముందుకు వెళ్తామని అన్నారు. మునుపటి సీఎం, 8 మంది మంత్రుల సమక్షంలో 1000 కోట్లతో వేములవాడ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్టు గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో చెప్పినట్లుగా ప్రజల మధ్యలో ఉంటానని, రాబోయే రోజుల్లో రేవంత్ సర్కార్‌కు అండగా నిలవాలని ఆది శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, సెస్ డైరెక్టర్ నామాల ఉమ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగారం వెంకటస్వామి, కనికర రాకేష్, మాజీ కౌన్సిలర్ గూడూరి మధు, పుల్కం రాజు, పులి రాంబాబు, మునిసిపల్ కమిషనర్ అన్వేష్ పాల్గొన్నారు.



## అభ్యాస సామర్థ్యాల దిశగా బోధన కొనసాగాలి: డీఈవో

* సప్తగిరి కాలనీ పాఠశాల పరిశీలన
* ఉపాధ్యాయులతో సమగ్ర చర్చ

**శెనార్తి మీడియా, కరీంనగర్:**



స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సప్తగిరి కాలనీని జిల్లా విద్యాధికారి (డీఈవో) శ్రీరాం మొండయ్య మంగళవారం సందర్శించారు. ప్రార్థన సమయంలోనే పాఠశాలకు హాజరైన ఆయన, విద్యార్థుల ప్రార్థన, ఇతర కార్యకలాపాలను పరిశీలించారు. తరువాత 9వ, 10వ తరగతుల జీవశాస్త్ర, గణిత బోధన పాఠాలను పూర్తిగా పీరియడ్ ముగిసే వరకు కూర్చుని గమనించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ, ప్రతి ఒక్కరి జీవితంలో ఆశయం ఉండాలని, ఆశయం సమాజ హితం, దేశ హితం దిశగా ఉండాలని సూచించారు. వృత్తి అనేది ఆశయం సాధనకు మార్గమని, దాన్ని సాధన సాధనార్థంగా ఎంచుకోవాలని తెలిపారు. తరువాత ఉపాధ్యాయులతో సమావేశమై, బోధనలో అభ్యాస సామర్థ్యాల సాధనకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రతి పాఠం నూతనంగా ఉండేలా ఉపాధ్యాయులు తగిన ప్రాక్టీస్ చేయాలని, అప్పుడే విద్యా లక్ష్యాలు పూర్తిగా సాధ్యమవుతాయని తెలిపారు. బోధన బాధ్యతగా కాకుండా సంతోషంగా, ఆస్వాదిస్తూ చేయాలని, అప్పుడు పాఠశాల వాతావరణం సానుకూలంగా మారుతుందన్నారు. పాఠశాల విద్యార్థుల సంఖ్య పెంపు కోసం కూడా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భనలో జిల్లా విద్యాశాఖ ప్రణాళయ సమన్వయకర్త మిల్కూరి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. రాజేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పెద్దమ్మ తల్లి గుడి పునర్నిర్మాణానికి రూ. 50 లక్షలు మంజూరు

* ఆది శ్రీనివాస్‌కు మారుపాక గ్రామస్తుల కృతజ్ఞతలు


**శెనార్తి మీడియా, వేములవాడ**

మారుపాకలోని పెద్దమ్మ తల్లి గుడి పునర్నిర్మాణానికి దేవాదాయ శాఖ ద్వారా రూ.50 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధుల మంజూరుకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయనను కలిసి చిరుసత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో మారుపాక మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నరేష్, ఏఎంసీ డైరెక్టర్ మల్లేశం, ముదిరాజ్ కుల సంఘ అధ్యక్షుడు రవి, ఉపాధ్యక్షుడు ఆశయ్య, ట్రెజరర్ అంజయ్య, ప్రధాన కార్యదర్శి ఎల్లయ్య, మత్స్యకార సంఘం అధ్యక్షుడు శేఖర్ బాబు, ఉపాధ్యక్షుడు తిరుపతి పాల్గొన్నారు. అలాగే కుల పెద్దలు మల్లయ్య, అశోక్, ముకుంద, తిరుపతి, స్వామి, రాజు, పోశయ్య, వెంకటేష్, శ్రీనివాస్, దేవయ్య, నాంపల్లి, శంకరయ్యతో పాటు యువకులు అశోక్, వినయ్, ప్రేమ్, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్‌రోడ్డును పూర్తి చేయించండి

* ఎమ్మెల్యేకు గన్నేరువరం మండలవాసుల వినతులు
* సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మంత్రులతో మాట్లాడి నిధుల మంజూరుకు చర్యలు
* బెజ్జంకి, గన్నేరువరం మండలాల్లో పలువురికి పరామర్శ
* గుండ్లపల్లిలో ఆలయ పనుల పురోగతి పరిశీలన

**శెనార్తి మీడియా, గన్నేరువరం :**



గన్నేరువరం మండలం గుండ్లపల్లి నుంచి పొత్తూరు వరకు చేపట్టిన రూ.74 కోట్ల విలువైన డబుల్ రోడ్డు పనులు నిధుల కొరత కారణంగా అసంపూర్తిగా నిలిచిపోయాయి. దీంతో రాకపోకలకు స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై బుధవారం ఎల్ఎండీ కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను గన్నేరువరం మండల ప్రజలు కలిసి తమ సమస్య వివరించారు. పనులు మధ్యలోనే ఆగిపోవడం వల్ల రాకపోకలు కష్టతరంగా మారాయని, తక్షణమే అవసరమైన నిధులు విడుదల చేసి పనులు పూర్తి చేయించాలని ఎమ్మెల్యేను కోరారు. వారి విజ్ఞప్తిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. సమస్య తీవ్రతను గుర్తించిన డాక్టర్ కవ్వంపల్లి అక్కడికక్కడే సంబంధిత మంత్రులతో ఫోన్లో మాట్లాడి విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రులు కూడా నిధుల మంజూరుకు హామీ ఇవ్వడంతో, త్వరలోనే పనులు పూర్తయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఎమ్మెల్యే కృషిపై గన్నేరువరం మండల ప్రజలు హర్షం వ్యక్తంచేశారు. ఎమ్మెల్యేను కలిసినవారిలో కాంగ్రెస్ గన్నేరువరం మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, నాయకులు అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, అలువాల కోటి, జే మన్మోహన్ రావు, మాతంగి అనిల్, కట్కం తిరుపతి, నర్సింహారెడ్డి, మైసంపల్లి తిరుపతి, మల్లేశం తదితరులున్నారు.

***బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ**

బెజ్జంకి, గన్నేరువరం మండలాల్లో ఇటీవల పలువురు మరణించగా వారి కుటుంబాలను మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం పరామర్శించారు. బెజ్జంకి మండలం రెడ్డికుంటపల్లిలో కాంగ్రెస్ నాయకుడు మానాల రవి తల్లి మానాల రాజవ్వ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. రాజవ్వ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గన్నేరువరం మండలం జంగపల్లిలో మాజీ సర్పంచ్ బొజ్జ కనుకయ్య అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కవ్వంపల్లి పరామర్శించారు. కనకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

***ఆలయ పనుల పరిశీలన**

గన్నేరువరం మండలం గుండ్లపల్లిలో 60 లక్షల రూపాయలతో కొత్తగా నిర్మిస్తున్న శ్రీరంగనాయకుల స్వామి ఆలయ పనుల పురోగతిని ఎమ్మెల్యే కవ్వంపల్లి పరిశీలించారు. ఆలయ కట్టడాల పరిశీలన సందర్భంగా కొన్ని సూచనలు చేయడంతోపాటు మార్పులూ సూచించారు. ఆలయ ఆవరణలో కొత్త పంచాయతీగా ఏర్పాటైనా గుండ్లపల్లి క్రాస్ రోడ్ పంచాయతీ నిర్మాణానికి దాదాపు 30 లక్షల రూపాయల విలువ చేసే రెండు గుంటల భూమిని విరాళంగా ఇచ్చిన వంగల నర్సింహారెడ్డి భూదాన పత్రాలు, రిజిస్ట్రేషన్ దస్తావేజులను పంచాయతీ రాజ్ ఏఈ సురేందర్ రెడ్డి, ఎంపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రాకేశ్ సమక్షంలో ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా వంగల నర్సింహారెడ్డిని ఎమ్మెల్యే కవ్వంపల్లి ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాలకు, విద్యాలయాలకు, గ్రామ అవసరాలకు భూములు దానమివ్వడం గొప్ప విషయమని చెప్పారు. విలువైన భూములను పంచాయతీ నిర్మాణానికి ఉచితంగా ఇవ్వడం ద్వారా వంగల నర్సింహారెడ్డి దాతృత్వాన్ని చాటుకున్నారని కొనియాడారు.

***ఎమ్మెల్యేను కలిసిన లబ్ధిదారులు**

గుండ్లపల్లికి ఎమ్మెల్యే వచ్చిన విషయం తెలిసి గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు శ్రీరంగనాయకుల స్వామి ఆలయం వద్దకు చేరుకుని ఆయనను కలిశారు. ఏళ్లనాటి సొంతింటి కలను సాకారం చేశారంటూ ఎమ్మెల్యేకు కృజ్ఞతలు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయని, ఇప్పటికే తొలి విడతగా తమకు లక్ష రూపాయలు జమ అయినట్టు తెలిపి సంతోషం వ్యక్తంచేశారు. కార్యక్రమాల్లో గన్నేరువరం, బెజ్జంకి మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు ముస్కు ఉపేందర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, కార్యనిర్వాహక అధ్యక్షుడు అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, గూడెల్లి శ్రీకాంత్, మాతంగి అనిల్, ఆర్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.